సామాజిక ఆసుపత్రిలో నిలిపేసిన కళ్లద్దాలు పంపిణీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట సామాజిక ఆసుపత్రి యందు ఈనెల 4వ తారీఖు నుండి కళ్లద్దాలు పంపిణీ నిలిపివేసినట్లు విజయనగరం జిల్లా ముఖ్యమంత్రి ఐ కేంద్రం మేనేజర్ శ్రీనివాసరావు తెలియజేశారు. కంటి చూపు ఆనక ఎంతోమంది ముసలివారు మరియు చిన్న పిల్లలు, అదేవిధంగా కళ్లద్దాలను కొనుగోలు చేసేటువంటి స్థితి లేనటువంటి పేదవారు ముఖ్యమంత్రి ఐ కేంద్రం లో కళ్లద్దాలు పంపిణీ నిలిపివేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అనేటువంటి విషయంతో ఏర్పాటు చేయబడిన ఈ ముఖ్యమంత్రి ఈ ఐ కేంద్రం లో కళ్లద్దాలు పంపిణీ వెంటనే చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పట్టణ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం : దొంగతనాల నియంత్రణకు రాష్ట్ర పోలీసుశాఖ లాక్డ్ హౌస్ మేనేజ్మెంట్ సిస్టం (ఎల్.హెచ్.ఎం.ఎస్)ను ప్రత్యేకంగా రూపొందించిందనీ, దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. ప్రజలు తమ అవసరాల నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లో తమ ఇండ్లలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎల్.హెచ్.ఎం.ఎస్. (లాక్డ్ హౌస్ మోనటరింగు సిస్టం) సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో విజయనగరం 1వ పట్టణ, 2వ పట్టణ, విజయనగరం రూరల్, నెల్లిమర్ల, బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలోని మున్సిపల్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చుని పేర్కొన్నారు. ఈ విధానం పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం వలన ఇల్లు విడిచిపెట్టి బయట ప్రాంతాలకు వెళ్ళే సమయాల్లోనే ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. ఈ మొబైల్ యాప్ సేవలు విజయనగరం 1వ, 2వ, రూరల్, నెల్లిమర్ల, బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలోని కార్పొరేషను, మున్సిపల్ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి అందు బాటులో ఉందన్నారు. ఈ ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ వినియోగం వలన ప్రజల ఆస్తుల రక్షణకు కవచంలా పని చేస్తుం దన్నారు. ఆయా పోలీసు స్టేషను పరిధిలోని ప్రజలెవరైనా తాము ఇల్లు విడిచి తమ స్వంత అవసరాలు, ఉద్యోగరీత్యా , ఏదైన ఇతర కారణాల వలన బయట ప్రాంతాలకు వెళు న్నట్లుగా సంబంధిత పోలీసు స్టేషనుకు ముందస్తు సమాచారాన్ని అందించినట్లయితే పోలీసులు ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తా రన్నారు. ఇందుకుగాను వారు తమ స్మార్ట్ ఫోనులో గూగుల్ ప్లే స్టోర్ నుండి ఎల్.హెచ్.ఎం.ఎస్.యాప్ ను డౌన్లోడు చేసుకొని, ఇంటి నుండే తమ పేరు, ఫోను నంబరు, లొకేషను వంటి ఇతర వివరాలను, ఎల్.హెచ్.ఎం.ఎస్. సేవలను ఎప్పటి నుండి ఎప్పటి వరకు పొందాలని అనుకుంటున్నారన్న విషయాలను యాప్లో నమోదు చేసి, రిక్వెస్ట్ పంపాలన్నారు. రిక్వెస్ట్ పంపిన తరువాత వారి మొబైల్ నంబరుకు ఒక రిజిస్ట్రేషను నంబరు వస్తుందని, ఈ నంబరునే యూజర్ ఐడిగా పొందవచ్చునన్నారు. ఇలా రిక్వెస్ పంపిన తరువాత సంబంధిత పోలీసు స్టేషను నుండి పోలీసులు సదరు ఇంటిని సందర్శించి, సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఆయా ఇండ్లపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తారన్నారు. నిఘా కొరకు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలతో ఈ యాప్ను అనుసంధానం చేయడంవలన దొంగ తనంలు జరగకుండా నియంత్రించ వచ్చునన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఇంటి పరిసరాలలోకి ప్రవేసించిన వెంటనే పోలీసు కంట్రోల్ రూంకు సమాచారం చేరవేస్తూ, అలారం మ్రోగుతుందన్నారు. దీనితో పోలీసులు అప్రమత్తమై, సంబంధిత పోలీసు స్టేషనుకు సమాచారం అందించి, దొంగతనాలు జరగకుండా నియంత్రించడంతోపాటు, నింది తులను కూడా రెడ్ హ్యాండడ్ గా పట్టుకో వచ్చునన్నారు. జిల్లాలో 43 సిసి కెమెరాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

పొలంబడిలో భాగంగా డ్రోన్ ద్వారా పిచికారి

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని శ్రీరంగరాజపురం గ్రామంలో ఐ ఎన్డిజిఏపి పొలంబడిని మంగళవారం నిర్వహించారు. ఇందులో ఏడికే మహారాజన్ ఆధ్వర్యంలో జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ పొలంబడిలో భాగంగా వరిలో పడ తెగులు ఆకు ముడత పురుగు నివారణకు ప్రొపికొనజోల్ మరియు ఎసిఫెట్ మందులను శంకర్రావు పొలంలో స్ప్రే చేయడం జరిగిందని ప్రస్తుత వాతావరణం పరిస్థితిలో పొడ తెగులు ఉధృతి పెరిగే అవకాశం ఉంది కాబట్టి ప్రొపివనజోల్ ఒక మిల్లీలీటర్ లేదా లీటర్ ఎక్స్ కొనజోల్ రెండు మిల్లీలీటర్లు లేదా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు స్ప్రేయింగ్ వలన కలిగే ఉపయోగాలు వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి వ్యవసాయ సహాయకులు వినయ్ కుమార్ తెలుగు నాడు ఎఫ్ పిఓ చైర్మన్ భారతి సీఈవో ఎస్.దుర్గ ప్రసాద్ రైతు ఇజ్జురోతు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అతిథిగజపతి రాజు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానానికి చెందిన నూతన ప్రచార రథాన్ని మంగళవారం అమ్మవారి ఆలయం వద్ద విజయనగరం శాసనసభ్యురాలు పూస పాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు ప్రారం భించారు. ముందుగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాసన సభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మ వారి పండుగ విశిష్టత ను తెలుపుతూ ప్రచారం చేసేందుకు నూతన రథాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఉత్తరాంధ్ర జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు హాజరయ్యే పైడితల్లి అమ్మవారి పండుగను 2017లో తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించినట్లు చెప్పారు. అదే విధంగా విజయనగరం ఉత్సవాలను కూడా ప్రభుత్వం నిర్వ హించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.అనంతరం అమ్మవారి ఆలయం అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ గ్రీన్ అంబాసిడర్ వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు ఆధ్వర్యములో గ్రామపంచాయతీ కార్య నిర్వహణ అధికారికి వారి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు.5 మంంది గ్రీన్ అంబసిడర్లకు 2019లో 9నెలకు 2020లో 6 నెలలు10 మందికి 2022లో జనవరి, ఫిబ్రవరి, మార్చి వేతనబకాయిలు చెల్లిం చాలని, 56 మంది స్వీపర్లకు సమానగా పని అప్పగించి పని భారం తగ్గించాలని కోరుతూ ఇఓకి వినతిపత్రం ఇచ్చారు. తధనంతరము ఎంపిడిఓ ఆఫీసులో ఈఒపిఆర్ డి గారికి సమస్యలు పరిష్కరించమని కోరగా గ్రామ పంచాయతీ నిధుల నుండి పలు దఫాలుగా వేతన బకాయిల్ చెల్లించేందుకు ఆదేశాలను ఇఓకి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమములో అప్పారావు 10 మంది గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు

బాల్య వివాహాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - గరివిడి : కలెక్టర్ ఆదేశాల మేరకు గరివిడి మండలంలో బాల్య వివాహాల మీద మరియు పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం 2013 పై చైల్డ్ అబ్యూస్ పై అంగన్వాడి కార్యకర్తలతో శిక్షణ కార్యక్రమం గరివిడి మండల పరిషత్ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాలు జరిపిస్తే వాటి వలన కలిగే నష్టాలు, శిక్షలు, జరిమానా, గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి కమిటీలు నిర్వహణ కమిటీలలో ఎవరెవరు సభ్యులు ఉంటారు అనేది వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ లక్ష్మీ నారాయణమ్మ, వన్ స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ భాస్కరరావు, మండల విద్యాశాఖ అధికారి పి.రామారావు, సిడిపిఓ ఆరుద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

వరద బాధితులకు కాపుశంభం విద్యార్థులు, ఉపాధ్యాయులు వితరణ

విశాలాంధ్ర - గరివిడి : విజయ వాడ వరద బాధితుల సహాయార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాపు శంభాంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు విరాళాలు సేకరించారు. ఈ మొత్తాన్ని వరద బాధితులకు అందజేయనున్నారు. రాష్ట్ర చరిత్ర లో మునుపెన్నడూ కనీ వినీ ఎరుగని వరద భీభత్సముతో అతలాకుతలమైన విజయవాడ వాసులకు జరిగిన నష్టాన్ని చూసి చలించి పోయిన చిన్నారులు, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తాము కూడా వారి కష్టాల్లో పాలుపంచుకోవాలని భావించి విరాళాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము, ఉపాధ్యాయులు చల్లా సింహాచలం, కే గోపాలకృష్ణ, బి పావని, కే జనార్ధన్ రావు కే మోహన్ కృష్ణ, జి.వి శ్రీదేవి, పి ప్రకాష్ రావు,వి పార్వతి ఎం.పద్మజ ఏ.నిర్మలా కుమారి, పెద్ది శ్రీను, బుద్ధగురు యోగ మిగతా ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి సిబ్బంది రఘుమండ రూప తదితరులు పాల్గొనడం జరిగింది.విద్యార్థులందరు తాము దాచుకున్న పొదుపు డబ్బులునుండి కొంత మొత్తాన్ని ఇచ్చి తమ యొక్క ధాతృత్వం చాటుకున్నారు... అలాగే మేము సైతం అంటూ అంగన్ వాడి చిన్నారులు మరియు సిబ్బంది కూడా ఇందులో పాలుపంచుకొని సుమారు నాలుగువేల రూపాయలు నిధిని సమకూర్చితమ సేవా భావాన్ని తెలియజేసారు.

సీతం కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజుల రేగ వద్ద ఉన్న సీతం కళాశాలలో మంగళవారం వన మహోత్సవం (మొక్కల నాటింపు కార్యక్రమం) చేపట్టారు. సీతం కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎం.శశి భూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ (90214208) ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్. సతీష్ కుమార్ నేతృత్వంలో 50 మంది వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారితో పాటు ఎన్ఎస్ఎస్ యూనిట్ చురుకైన పాత్రను పోషించింది. సీతం డైరెక్టర్ ప్రజలను ఆకర్షిస్తూ నగరాన్ని "పచ్చ నగరం"గా మారించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు

విశాలాంధ్ర - చీపురుపల్లి : భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి శాసనసభ్యులు కి మిడి కళా వెంకట్రావు కోరారు. ఆదివారం సాయంత్రం చీపురుపల్లి మండలంలోని వర్షాలు కారణంగా ముంపునకు గురైన గ్రామాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రత్యేకించి మండలంలోని గొల్లల ములగం, సంకుపాలెం తదితర ప్రాంతాల్లో ఎంఎల్ ఏ పర్యటన జరిపారు. అనంతం చీపురుపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఆత్యవసరమైతే తప్పా బయటకు రాకుడదని, ప్రయాణాలు కూడా వాయిదా వేసుకోవాలని సూచించారు. జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాలువలు,వరదలు వచ్చే పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు...శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో, మట్టి మిద్దెలలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. ఏవైనా సంఘటనలు జరిగితే అధికారులు అప్రమత్తంగా ఉండాలని నష్టాలు జరగకుండా అంచనాలు వేయాలని ఆయన కోరారు. ఎక్కడా కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని ఆయన సూచించారు.చెరువులు, వాగులు, కుంటల్లోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పొంగుతున్న వాగుల కారణంగా ఇటువంటి నష్టాలు వాటిలకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రత్యేకించి పంట నష్టాలు పైన అంచనాలు వేయాలని ఏ ఒక్క రైతుకి నష్టం జరగకుండా ప్రభుత్వం ఆదుకోవడం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఏ ఒక్కరు మధన పడవలసిన అవసరం లేదని ఎమ్మెల్యే వివరించారు. విజయవాడలో వరదల కారణంగా అతలాకుతలం అవుతున్న జన సందోహానికి చంద్రన్న పెద్ద అండగా నిలిచారన్నారు. మన ప్రాంతంలో కూడా ఎవరికి నష్టం జరిగిన ప్రభుత్వం ఆదుకోవడానికి ముందంజలో ఉంటాదని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పెద్ద బాబురావు తెలుగుదేశం నాయకులు కే త్రిమూర్తులు రాజు, రౌతు కామ నాయుడు, టౌన్ పార్టీ అధ్యక్షులు గవిడి నాగరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి విసిన గిరి శ్రీనివాసరావు , తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముళ్ళు రమణ, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ ధర్నాన రామచంద్రుడు, గొల్లలమూలగాం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడే సన్యాస అప్పలనాయుడు, మహిళా నాయకులు సబ్బి సోనియా, పార్లమెంటరీ నియోజకవర్గం మహిళా ప్రతినిధి హారతి సాహూ , తదితరులు పాల్గొన్నారు.

చిన్ని చేతులు..... పెద్ద మనసులు

విశాలాంధ్ర - గరివిడి : విజయవాడ వరద బాధితుల సహాయార్ధం ఎంపీయూపీఎస్ చుక్కవలస విద్యార్థులు పెద్దమనసుతో ఆలోచించి విరాళాల రూపంలో 2090/- రూపాయలు వసూలు చేసి ప్రధానో పాధ్యాయులు వారికి అందజేశారు. వాటిని ముఖ్య మంత్రి సహాయనిదికి ఆన్లైన్ ద్వారా పం పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది.

ఘనంగా అన్నదానం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో కొత్తగ్రహారం సాయి అన్నపూర్ణ ఎన్ క్లేవ్లో వినాయక నవ రాత్రుల సందర్భంగా మంగళవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. అపార్ట్ మెంట్స్లోని సభ్యులు పెంటపాటి వేణు నేతృత్వంలో మూడు రోజుల పాటు వినాయక ఉత్సవాలు జరిగాయి. సోమవారం అనుపు అనంతరం మంగళవారం అన్నదానం జరిగింది. సుమారు 400 పైగా చుటు పక్కల ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమం శశాంక్, అరుణ్, దాక్షాయణి, హరీష్, ప్రియ, విష్ణు, వాసంతి, వనజాక్షి ఆధ్వర్యంలో జరిగింది.

విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఛైర్ పర్సన్ బంగారు సరోజిని కోరారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యా లయంలో మంగళవారం విద్యుత్ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న పోల్స్ ను సరిచేయాలని చెప్పారు. అలాగే లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. సమావేశంలో కమిషనర్ విశ్వేశ్వర రావు, వైస్ చైర్మెన్ సముద్రపు రామారావు, విద్యుత్ శాఖ ఎఇ పాల్గొన్నారు.

పశువుల సంత అనుమతి కమిటీ సమావేశం వాయిదా

విశాలాంధ్ర - జామి: మండలంలోని అలమండ పశువుల సంతకు అనుమతులు ఇచ్చే ఇషయమై అధికారులతో కూడిన కమిటీ సమావేశం వాయిదా పడింది. మండలంలోని లొట్లపల్లి సచివాలయంలో కమిటీ సమావేశం ఇవోపిఆర్డి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశానికి తహశీల్దార్ ఐ.కృష్ణలత, వెటర్నరీ డాక్టర్ నరేష్, గ్రామ సర్పంచ్ జన్నెల సూరిదేముడు, జంతుసంరక్షణ సమైఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లోగిశ రామకృష్ణతో పాటు స్థానిక విఆర్వో ఇతర సిబ్బంది హాజరయ్యారు. కానీ కమిటీలో ప్రధానమైన మార్కెటింగ్, రవాణాశాఖ, పోలీస్ శాఖలనుంచి అధికారులు హాజరుకాకపోవడంతో సమావేశాన్ని ఈనెల 17 వచ్చే మంగళవారానికి వాయిదా వేస్తున్నామని శ్రీదేవి తెలిపారు.

ఎన్.కె.ఆర్.పురం అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు

విశాలాంధ్ర - వేపాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని, అయిన ప్పటికీ చిన్నపిల్లల్లో క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువు లోపాలు బయట పడుతూనే ఉన్నాయి. వీటికి చెక్పెట్టి, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా, శిశు సంక్షేమశాఖ ఈ నెలలో పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మండలంలోని నీలకంఠ రాజపురం క్లస్టర పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాల్లో మాసోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారంపై ఆహార తయారీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. గర్భిణీలు బాలింతలు 7 నెలల నుండి మూడు సంవత్సరాల లోపు గల పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలను తినాలని, ముఖ్యంగా ఆకుకూరలు తినాలని సూచించారు. అలాగే బాలా మృతంతో బిస్కెట్లు, కేకులు, సోడి పిండితో జున్ను, అట్లు, పకోడీ, ఆకుకూరతో చపాతీలు, మొలకెత్తిన పెసలు, చిరుధాన్యాలు తెలగపిండి వడియాలు వంటి ఆహార పదార్థాలను వంటి వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సూపర్వైజర్ భాగ్యవతి, అంగన్వాడీ కార్య కర్తలు, ఎం.నాగమణి, జె.రమాబాయి, బి.సూర్యకుమారి, కే.సత్యవతి, డి.వి.రమణమ్మ, ఎస్.వి.సీతారత్నం, ఆశాజ్యోతి, ఆయాలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

విశాలాంధ్ర - మెరకముడిదాం : విద్యార్థులలో వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే ప్రతి ఒక్క విద్యార్థి పరిశుభ్రతతో పాటు అన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రశాంతి అన్నారు. మంగళవారం కొత్త కర్ర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలతో పాటు బరువు ఎత్తులును నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు చేతులు శుభ్రం చేసే పద్ధతులను ప్రదర్శన రూపంలో తెలియ పరిచారు. ఆకు కూరలు పప్పుదినుసులు, గుడ్లు, కూరగాయలు తోకూడిన ఆహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించిన నాడు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని విద్యార్థులకి తెలియపరిచారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఏఎన్ఎమ్ కోట్ల రామలక్ష్మి, ఉపాధ్యాయులు టి.వి. వి.ఎల్ నరసింహం, పల్లేడ రమేష్, విజినిగిరి శంకర్ పాల్గొన్నారు.

జిల్లాలో బీసీ సంక్షేమ భవనం నిర్మించాలి

బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో బీసీ భవన్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అలకా నంద కాలనీలో సంఘ కార్యాలయం లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు హాయంలో జిల్లాలో బీసీ భవన్ నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. జిల్లాలో బీసీల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో బీసీ సంక్షేమ సంఘం విభాగాల నూతన కమిటీ లను నియమిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె సూరిబాబు జిల్లాఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జి, యాసరపు పైడన్న, జిల్లా కార్యదర్శి వడిశల శ్రీనివాస రావు, పతివాడ రమణ, చెల్లూరి రమణ, యువజన జిల్లా అధ్యక్షులు బొబ్బాది చంద్రనాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి వాళ్ళే హరి ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఆతవ సన్యాసిరావు, పల్లి తాతా రావు, అనంతగిరి సాయి కిషోర్, మహంతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వినాయక ప్రతిమలను నిమజ్జనంలో పోలీస్ సిబ్బందికి సహకరించండి

పట్టణ సీఐ సతీష్ కుమార్

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ మండల పరిధిలో వినాయక ప్రతిమల నిమజ్జనం కార్యక్రమంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రజలు సహకరించాలని పట్టణ సీఐ కే సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం శ్రీను అధ్యక్షతన వినాయక ప్రతిమల నిమజ్జనం లో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి తాసిల్దార్ ఎం శ్రీను, పట్టణ సీఐ కే.సతీష్ కుమార్, మండల అభివృద్ధి అధికారి రవికుమార్ లతో తాసిల్దార్ ఎం.శ్రీను అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. వినాయక ప్రతిమలను నిమజ్జనం కార్యక్రమంలో ఎవరు చెరువులో దిగకుండా నిర్ణయించిన చెరువుగట్టు వద్దకు వినాయక ప్రతిమల తీసుకు వచ్చి క్రేన్ సహాయంతో నిమజ్జనం చేయడానికి సంబంధిత అధికారులు చర్యలు చేపడుతున్నారు. దీంతో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ఉంటుందని అధికారులు అంటున్నారు.

మారికా గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర - లక్కవరపుకోట : వేపాడ మండలం కారకవలస పంచాయతీ మారిక గ్రామ సమస్యలు గ్రామానికి వెళ్ళు తారు రోడ్డు నిర్మించాలని, ఇంటింటి కొళాయిలు, పోడు భూములు పట్టాల సమస్యలు అలాగే రుణాలు వచ్చే విధంగా వంటి సమస్యలు పరిష్కరించాలని మంగళవారం ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి లక్కవరపుకోట మండల కేంద్రంలో తన నివాసంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే కోళ్ల సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొట్టాడ రమణ మూర్తి జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జేజేఎమ్ పల్స్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో మంగళవారం ఎమ్డిఓ ఎస్.రామకృష్ణ తనకి కార్యలయంలో ఇంజనీరింగ్ సహాయకులతో వెబ్ఎక్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రధానంగా జేజేఎమ్ పల్స్ సర్వే త్వరగా పూర్తి చేయాలని, ఇప్పటికే మనం 87% పూర్తి చేసి ఉన్నాం అని, రిమైనింగ్ కూడా అనగా 100% సర్వే కంప్లీట్ చేయాలని ఆదేశించడం జరిగింది. ఎక్కడైనా ఎలాంటి టెక్నికల్ ఇష్యూస్ ఉన్న తెలియజేయాలని సూచించారు. అలాగే ఓడిఎఫ్ ప్లస్ కూడా 100% పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అలాగే ఈ సైక్లోన్ ప్రభావం వలన ఎక్కడైనా రోడ్ గానీ బిల్డింగ్స్ గానీ దెబ్బ తిన్నట్లు అయితే తెలియజేయమని వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుతుంది అని తెలిపారు.

గంజాయి తరలిస్తున్న నలుగురి వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర - బొండపల్లి : బొండపల్లి పోలీస్ స్టేషన్లో బొబ్బిలి డిఎస్పి పి శ్రీనివాసరావు సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొట్లాం రైల్వే స్టేషన్ సమీపంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని తెలిపారు వారు విజయనగరానికి చెందిన కే.ఫణీంద్ర పట్నాయక్ అల్లు సాగర్ తేజస్వరూప్ ఒడిస్సా లోని ముని గోడ కు చెందిన సరోజ్ పటేల్లు మానస్పదంగా రైల్వే స్టేషన్ వద్ద సంచరిస్తుండగా పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్సై యు మహేష్ సిబ్బంది తో వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు అనంతరం వారిని తనిఖీ చేసి వారి వద్ద రెండున్నర కేజీల గంజాయితోపాటు రెండు సెల్ ఫోన్లు 6000 నగదు సరోజ్ పటేల్ వద్ద కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏవి రమణ బొండపల్లి ఎస్సై యు మహేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం స్థానిక ఆర్టిసి డిపో పరిసర ప్రాంతాల ప్రయాణికుల కోసం బుధవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విజయనగరం ఆర్టిసి డిపో మేనేజర్ జె. శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ఆరు గంటల వరకు డైల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

విశాలాంధ్ర - విజయనగరం
పేజి : 2
బుధవారం 11, సెప్టెంబరు 2024

ప్రభుత్వ డిగ్రీ కళాశాల 3వ కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ నేడే ఆఖరి రోజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రభుత్వ డిగ్రీ కళాశాల శృంగవరపుకోట 3వ కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ నేటితో ముగుస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు తెలియజేశారు కావున ప్రధమ సంవత్స రంలో జాయిన్ అవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 3వ కౌన్సిలింగ్ అవకాశం

కల్పించబడుతుందని కావున రిజిస్ట్రేషన్ చేయించుకోదగిన వారు ఇంటర్మీ డియట్ టిసి పదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ పట్టుకొని కళా శాలకు వచ్చి నట్లయితే ఉచి తంగా రిజి స్ట్రేషన్ చేస్తామని తెలియ జేశారు అదే విధంగా వెబ్ ఆప్షన్లు ఈనెల 11 వ తేది నుంచి 16 తేది వరకు ఉంటాయని తెలియజేశారు.

సెప్టెంబర్ 14 న మెగా లోక్ అదాలత్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట సివిల్ జడ్జి కమ్ ప్రధమశ్రేణి మేజిస్ట్రేట్ కోర్టులో ఈ నెల 14 వ తేదీన మెగా లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయవాదుల సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సూరి దేముడు మాట్లాడుతూ కక్షిదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని, సివిల్, క్రైం కేసుల సత్వర పరిష్కారానికి సహకరించాలని కోరారు. న్యాయ వాదులందరూ కక్షిదారులను లోక్ అదాలత్ కు హాజర యేలా ప్రోత్సాహించాలన్నారు. సమావేశంలో కార్య దర్శి బి.సత్యన్నారాయణ, సహ కార్యదర్శి యల్.అప్పా రావు, కోశాధికారి బి.త్రిమూర్తులు, సీనియర్ జూని యర్ న్యాయవాదులు జి.ప్రకాశరావు, యమ్. దొరబాబు, ఆర్.సత్యన్నారాయణ, బి.రామ కృష్ణ, వి.శ్రీనివాస రావు, డబ్ల్యు.యస్.శర్మ, బి.వి.యస్. రామా రావు, జి.చిట్టిబాబు, బి.శేఖర్ బాబు, టి.వి.రమణ మూర్తి, సి.హెచ్.ఆర్.ఏ.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు జరపాలి

విశాలాంధ్ర - రామభద్రపురం : గ్రామాలలో వినాయక నిమజ్జనం జరిపేటప్పుడు యూత్ కుర్రవాళ్ళు ఘర్షణలు పడకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాటా ్లడుతూ నిమజ్జనం రాత్రి 10 గంటల లోపు జరుపు కోవాలని అన్నారు. 10 గంటల దాటితే ఆ కమిటీ కుర్ర వారిపై కేసులు నమోదు చేసి డీజేలపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. మహిళా పోలీసులందరూ నిమజ్జనం జరిగేటప్పుడు దగ్గర ఉండీ ఘర్షణ లేకుండా చూడాలని కోరారు. అలాగే యువత కూడా నిమజ్జనం జరిగేటప్పుడు చెరువుల్లో దిగవద్దని అన్నారు. అలాగే మహిళా పోలీసులు గ్రామంలో రాత్రిపూట సోరీలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అప్పారావు,పి సి నాగార్జున పాల్గొన్నారు

స్టాఫ్ నర్సను రెగ్యులర్ చేయాలని ఆందోళన

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతి నగరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మంగళవారం ఔట్సోర్సింగ్ స్టాఫ్ నర్సులు నిరసన వ్యక్తం చేశారు గత 15 సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ లను రెగ్యులర్ చేయకుండా కొత్తవారిని రెగ్యులర్ చేయడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు ఏ ప్రభుత్వం వచ్చిన తమకు న్యాయం జరగడం లేదని అన్నారు ప్రభుత్వం పట్టించుకొని తనకు రెగ్యులర్ చేయాలని కోరారు.

సువర్ణముఖి రిజర్వాయర్ వద్ద 75 వేల మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకానికి అనుమతి

జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : సువర్ణముఖి రిజర్వాయర్ వద్ద 75 వేల మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకానికి ప్రభుత్వం నుండి అన్ని రకాల అనుమతులు లభించాయని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమా వేశం జరిగింది. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక తవ్వకానికి 11 ఏజెన్సీ లు దరఖాస్తులు సమర్పించాయని అయితే ఈ ఏజెన్సీల సామర్ధ్యాన్ని తనిఖీ చేసి నివేదిక సమ ర్పించాలని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ కు కలెక్టర్ సూచించారు. వారి వద్ద నున్న మెషినరి, యంత్రాలు, ఇన్ఫ్రా, రోజుకు ఎన్ని క్యూసెక్కులు తవ్వగల సామర్ధ్యం ఉన్నదీ తదితర

అంశాలను తనిఖీ చేయాలనీ తెలిపారు. వంగర మండలం కొండచాకరపల్లి వద్ద స్టాక్ పాయింట్ పెడితే జిల్లాకు దూరంగా ఉంటుందని, వెళ్ళే రహదారి కూడా సింగల్ కావడం లారీలకు ఇబ్బందికరంగా ఉంటుందని, పర్యవేక్షణ కూడా పక్కాగా ఉండదని, ఇసుక వినియోగదారులకు అసౌకర్యంగా ఉంటుందని భావించి బొబ్బిలి లేదా రామభద్రాపురం లలో స్టాక్ పాయింట్ పెట్టడానికి ప్రభుత్వ స్థలం గుర్తించాలని బొబ్బిలి ఆర్.డి.ఓ కు సూచించారు. ఆ మేరకు జిల్లా స్థాయి కమిటీ లో తీర్మానం చేసారు. నూతన ఇసుక విధానంలో సాంకేతికత ద్వారా పారదర్శకంగా ఉండేలా ఆన్లైన్ ప్రాసెస్ లోనే జరుగుతుందని, స్టాక్ యార్డ్ లను, రీచ్‌లను సమర్ధవంతంగా నిర్వహించి, సరైన గస్తీ వ్యవస్థను ఏర్పాటు చేసి ఆడిట్ సిస్టంను సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం ఒక ఐ.టి వ్యవస్థ ను ఏర్పాటు చేయాలనీ, రెండు మొబైల్ ఫోన్లను, ప్రింటర్ ను , సిసి కెమెరా లను తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను స్టాక్ పాయింట్ వద్ద సిద్ధాంగా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశం లో జే సి సేతు మాధవన్, ఆర్.డి.ఓ లు సూర్యకళ, సాయి శ్రీ, శాంతి, ఉప రవాణా కమీషనర్ మణి కుమార్, మైన్స్ డిడి సూర్య చంద్ర రావు, డి.పి.ఓ శ్రీధర్ రాజు, డి.ఎస్.పి గోవింద రావు, తఃసిల్దార్లు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : జెడ్పీటీసీ వలిరెడ్డి

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి మండలంలోని శ్రీకాకుళం రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాన్ని గుర్తించి రోడ్డు కిరువైపులా పేరుకుపోయిన మొక్కలను తొలగించి ప్రమాదాల నివారణకు జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, శ్రీనివాస్ నాయుడు దంపతులు తీసుకున్న చర్యలకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని, అలజంగి, మెట్టపల్లి, సంకుపాలెం వరకు యాక్సిడెంట్ జోన్ లో రోడ్డు కి ఇరువైపులా తుప్పలు, పిచ్చి మొక్కలు పూర్తిగా రోడ్డు మీదకు వచ్చి రోడ్డు మలుపుల వద్ద రోడ్డు అసలు కనిపించక యాక్సిడెంట్ లు అవుతున్న పరిస్థితిని అక్కడి ప్రజలు, యూత్ సభ్యులు జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష శ్రీనివాసనాయుడు గారి దృష్టి కి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించి తన సొంత నిధులు తో జేసీబీ ఏర్పాటు చేసి రోడ్డు కి ఇరువైపులా ఉన్న పొదలు, మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టారు. జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు పర్యవేక్షణలో రోడ్డుకు ఇరువైపులా ఉప్పల తొలగించారు. చీపురుపల్లి నుంచి సుభద్రపురం రోడ్డు లో అలజంగి నుంచి ముల్లుపేట మధ్యలో, అలాగే మెట్టపల్లి నుంచి సంకుపాలెం వరకు యాక్సిడెంట్ జోన్ మలుపుల వద్ద ప్రమాద సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి అని, స్థానిక యువకులు జడ్పిటిసి దృష్టికి తీసుకువచ్చారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న పరిస్థితి ఉంది అని చాలా మంది యాక్సిడెంట్‌లో ప్రాణాలు

కోల్పోవడం అలాగే వికలాంగులుగా మారుతుండడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేయడంతో ప్రమాదాల నివారణకు చర్యలను చేపట్టారు. సమస్య తీవ్రత్త దృష్టిలో పెట్టుకొని ఆర్ అండ్ బి నిధులు ఇంత తొందరలో మంజూరు అయ్యే అవకాశం లేదు కనుక ప్రజల కోసం సొంత డబ్బులు తో ఈ పని చేస్తున్నాం అని వలి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్సార్ పార్టీ నాయకులు జడ్పీటీసీ ప్రతినిధి, జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మెట్టపల్లి మాజీ సర్పంచ్ చందక శ్రీనివాసరావు, ఎంపీటీసీ మీసాల ఈశ్వరావు, రామలింగాపురం మాజీ సొసైటీ అధ్యక్షులు రేవల్ల సత్తిబాబు, కుమార్, రాము, ప్రభాత్, సత్యం, దుర్గారావు వెంకీ, సంతోష్ పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయ నిధికి రూ.1లక్ష విరాళం

సీఎం చంద్రబాబుకు అందించిన వెల్ఫేర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

విశాలాంధ్ర - వేపాడ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమై వరదలలో చిక్కిపోయిన వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ఏ డ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ లో పనిచేస్తున్న చిన్న ఉద్యోగస్తులు రూ.1లక్ష రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో కురిసిన భారీ వర్షాలు వల్ల జరగుతున్న వరద బీభత్సం మమ్మల్ని ఎంతగానో కలచివేసిందని అందుకు చలించి పోయమని ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాల అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు జి.లక్ష్మీనారాయణ తెలిపారని. ఈ విపత్కర పరిస్థితుల దృష్ట్యా, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ తరపున వరద బాధితుల సహాయ నిధికి రూ.1ఒక లక్ష విరాళంగా సీఎం నారా చంద్రబాబు నాయుడుకి అందించడం మాకు సంతో షంగా ఉందన్నారు. అలాగే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మా సంస్థ ఉద్యోగులపై హర్షం వ్యక్తం చేసి ఈ సహకారం కొంత ఉపశమనాన్ని

అందజేస్తుందని, వరదల వల్ల ప్రభావితమైన వారు కోలుకోని పునర్ని ర్మాణ ప్రయత్నాలలో మా చిన్న సహకారం సహాయపడుతుందని మేము ఆశిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జి.లక్ష్మి నారాయణ,ప్రధాన కార్యదర్శి, పి.వెంకట్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.ప్రవీణ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, జి.వంశీ కృష్ణ, ఎమ్.రామూర్తి నాయక్ పాల్గొన్నారని రాష్ట్ర ట్రెజరీ ఏ. రవి కిరణ్ తెలిపారు.

ఐటిఐ పాస్ అయిన వారికి జాబ్ మేళా

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : ఉత్తరంధ్ర జిల్లాలకి సంబందించి ప్రభుత్వ ఐ.టి.ఐ (ఓల్డ్), కంచరపాలెం, విశాఖపట్నం లో ఈనెల 12న ఉదయం 9 గంట నుండి అశోక్ లేలాండ్ కంపెనీ వారి జాబ్ ఫెర్ నిర్వహిస్తున్నట్లు ఆర్.వి. రమణ జోన్-1, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ (ఎప్రింటీస్) విశాఖపట్నం, జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐ.టి.ఐ. విజయనగరం టి.వి.గిరి పేర్కొ న్నారు. ఫిట్టర్, ఎలక్ట్రిషియన్ వెల్డర్, మోటార్ మెకానిక్, డీజిల్ మెకానిక్ మరియు ఆటో పెయింటర్ ట్రేడ్ల యందు ఐ.టి.ఐ పాసైనా వారు ఈ మేళా లో పాల్గొనవచ్చు అని తెలిపారు. పైన తెలిపిన ట్రేడులలో ఐ.టి.ఐ పాస్, ఈ సంవత్సరం పాసైన విద్యార్థులు కూడా అర్హులన్నారు. అభ్యర్థి యొక్క వయో పరిమితి 26 సంవత్సరాలు. ఉండాలన్నారు. దుబాయి (యు ఏ ఈ) లో పని చేయాల్సి ఉంటా దన్నారు. కనీసం 2 సంవత్సరాలు అనుభవం ఉన్నవారికి ప్రాదాన్యత ఉంటుందన్నారు శాలరీ (8 గంటల డ్యూటి)ం ఓ.టి (అవసరం అయితే) రవాణా, వసతి మరియు భోజనం ఉచితమని తెలిపారు మెడికల్ ఇన్సూరెన్స్ కల్పించబడునని, వార్షిక బోనస్, ఇతర ప్రయోజనాలు యుఏఈ రూల్స్ ప్రకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గల వారు బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికేట్స్, ఆధార్ కార్డ్ మరియు 2 ఫోటోస్ తొ పాటు హాజరు కావాలని తెలిపారు.

రెవెన్యూ భూ మాయ

- సాగుదారునికి తెలియకుండా వేరొకరి పేరున మ్యూటేషన్
- జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు - నాలిక్కరుచుకుంటున్న అధికారులు

విశాలాంధ్ర - జామి : ఏళ్ళతరబడి సాగు హక్కులుతో పాటు అన్ని ఆధారాలు ఉన్నాయని, తమపేరున ఆన్‌లైన్ చేయాలని రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్ళరిగేలా తిరిగినా ఏదో కారణంతో అధికారులు తిరస్కరించడం జరుగుతునే ఉంది. అయితే వివాదస్పదంగా ఉన్న భూమిని దాదాపు 40 ఏళ్ళగా సాగులో ఉన్న రైతుకు తెలియకుండా అతని ఆధీనంలో ఉన్న భూమిని వేరొకరికి మ్యూటేషన్ చేసిన ఘనత మన జామి తహాశీల్దార్ కార్యాలయం అధికారులకి దక్కుతుంది. ఎన్నో మలుపులు తిరిగిన ఈ సమస్య చివరకు జిల్లా కలెక్టర్ వద్దకు చేరింది. తమకు న్యాయం జరగదని తెలుసుకుని బాధితుడు జిల్లా కలెక్టర్ నిర్వహించే గ్రీవెన్స్‌లో తమ ఆవేదన చెప్పుకున్నాడు.. వివరాల్లోకి వెళితే..

మండలంలోని గొడుకొమ్ము సింగవరం రెవెన్యూ పరిదిలో (ఎల్‌పిఎం నెం.487) సర్వేనెం. 61-13లో 0.64 సెంట్లు, (ఎల్‌పిఎం-483) సర్వేనెం.61-18లో 0.83 సెంట్లు భూమిని దాదాపు 40 క్రితం కడగల కుటుంబానికి చెందిన వారినుంచి అలమండ గ్రామానికి చెందిన బండారు వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులు కొనుగోలు చేసారు. అందుకు సంభందించిన ఆధారాలు పత్రాలు ఉన్నాయి. కానీ ఎఫ్‌సివోలో మాత్రం కడగల కుటుభసభ్యుల పేరున నమోదై ఉన్నాయి. అప్పటినుంచి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకపోవడంతో బండారు కుటుంభసభ్యులు మామిడి తోటలను సాగు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కడగల కుటుంబానికి చెందిన వారసులు రెవెన్యూ అధికారులను సంప్రదించి తమ పేరున ఉన్న భూమిని తమకు మ్యూటేషన్ చేయాలని ప్రతిపాదనలు పెట్టారు. తరువాత ఏం జరిగిందో.. కానీ స్థానిక విఆర్‌వో వేముల స్వాతి కడగల కుటుంబసభ్యులకు అనుకూలంగా మ్యూటేషన్‌కు అన్ని ఏర్పాట్లు చేయగా, కార్యాలయంలో సైతం సంభందిత ఫైల్ ఆమోదించబడింది. అంతే తమపేరున ఆన్‌లైన్‌లో భూమి రావడంతో వెంటనే కడగల కుటుంబసభ్యులు ఆభూమిని వేరొకరికి రోజుల వ్యవదిలోనే అమ్మకాలు చేసేసారు. ఇదంతా ఒక అద్భుతమైన మాయా చిత్రంగా కనిపిస్తోంది. ఈవిషయం తెలుసుకున్న సాగుదారుడు బండారు వెంకటేశ్వరరావు రెవెన్యూ అధికారులను సంప్రదించి వివరాలు చెప్పినా వారినుంచి సరైన సమాధానం రాకపోవడంతో నేరుగా జిల్లా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. దీంతో కథ క్లైమాక్స్‌కు చేరింది. తాము చేసిన తప్పును తెలుసుకున్న రెవెన్యూ అధికారులు మ్యూటేషన్ చేసిన భూమిని వివాదస్పద భూముల జాబితాలో పెడతామని చెబుతున్నారు.

ఈ వ్యవహారం అంతా గత తహాశీల్దార్ హాయాంలో జరగడంతో ప్రస్తుతం తహాశీల్దార్‌కు విషయాలు ఏమీ తెలియదు. అయితే జిల్లా గ్రీవెన్స్‌నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు చకచకా విచారణ చేసి జరిగిన తప్పును నివారించే చర్యలకు సిఫార్సు చేస్తున్నారు. అయితే ఇంత కథను తెరవెనుక నడిపించిందెవరు.. ఏమి ఆశించి చేసారో అనేది కార్యాలయ గోడలకే తెలియాలి మరి..!

గ్రామాల్లో గృహ సందర్శన

విశాలాంధ్ర - వంగర : గ్రామాల్లో వైద్యఆరోగ్య సిబ్బంది గృహ సందర్శన కార్యక్రమం చేపట్టినట్లు, అంతే కాకుండా జిల్లాలో 68 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి గ్రామాల్లో ఫీవర్ సర్వే జరుగు తుందని,విజయనగరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కర్ రావు తెలిపారు. మంగళ వారం నాడు మధ్యాహ్నం ఆయన వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంద ర్శించారు. అనంతరం స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. ఈ ఫీవర్ సర్వే ఏఎన్ ఎం ఆశా, ఎం ఎం హెచ్ పి,హెల్త్ అసిస్టెంట్లు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.అంతేకాకుండా వారంలో 2 రోజులు గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ, డయేరియా, వైరల్ ఫీవర్ ల తదితర వాటి పైఈ సెప్టెంబర్ నెలాఖరు వరకూ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా మొత్తం ఈ రోజువరకూ 1250 వరకూ వైరల్ ఫీవర్ కేసు లున్నాయన్నారు. గత జనవరి నుండి ఇంతవరకూ 524మలేరియా,132 డెంగ్యూ జ్వరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సోమవారం నాడు ఒక్క రోజు జిల్లా మొత్తం పైన 53వైరల్ జ్వరాలు కేసులు నమోదయ్యాయన్నారు. వీటికివెంటనే ట్రీట్మెంట్ అందించాలని అదేశాలిచ్చిన ట్లువివరించారు. జిల్లాలో రెండు కొత్త ప్రథమి కారోగ్య కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని ఆయన తెలిపారు. కల్లేపల్లి, వంగర మండలంలో అరసాడలలో కొత్త హాస్పటల్ ఏర్పాటుకానున్నాయన్నారు.అరసా డ కొత్త ఆరోగ్యకేంద్రానికి స్థలం లేక భవన నదుపాయం ఏర్పాటు కాక ఆలస్యమైందని, అరసాడ హాస్పటల్ కోసం రాజాం నియోజక వర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ హాస్పటల్ నిర్మాణానికి ఎకరా భూమి కేటాయి ఇస్తానని చెప్పిన ట్లుఆయన చెప్పారు. అభూమి కేటాయించే వరకూ అరసాడ గ్రామంలో వెల్నెస్ సెంటర్ పనులు పూర్తి యితే అభవనంలో.కొత్త పీ హెచ్‌సీసీ ఏర్పాటు చేస్తామనితెలిపారు. జిల్లాలో గల 27 మండలాలకు సంబంధించి ఒక్కొక్క మండలానికి ఇద్దరేసి వంతునమండలానికి ఇద్దరేసి వంతున మెడికల్ఆఫీసర్సు ఉన్నట్లు తెలిపారు.అంతే కాకుండా హాస్పటల్ నందు పరీక్షలు చేసిన రూం ను మలేరియా,డెంగ్యూ, టీబీ (టెస్టు)పరీక్షలు తదితర వివరాలను ఎం.దమయంతి నీ అడిగి,టెస్టు నమోదు చేసిన రికార్డులను ఆయన క్షుణ్ణం గాపరిశీలించారు. పేశంట్లుండే రూం ను సందర్శించి అందులో ఉన్నటువంటి పేషంట్కు టుంబ సభ్యులను వైద్య సేవలు అందించే విధానాన్ని తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు సిరికి జ్యోతి, సుస్మితాదయాజినా, నరసింగరావు, గంట తవిట మ్మ, ఫాం సిస్ట్ సురేష్,తదితర మెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

భారీ వర్షాలను ప్రకృతి విపత్తుగా పరిగణించాలి : డీసీసీ తీర్మానం

జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడి

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో ఈనెల 7,8 తేదీల్లో వాయుగుండం కారణంగా కురిసిన భారీవర్షాల ప్రభావం వల్ల రైతులకు పంటనష్టంతో పాటు, పలు ప్రభుత్వ శాఖల ఆస్తులకు పెద్దఎత్తున నష్టం వాటిల్లిన దృష్ట్యా దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించాలని కోరుతూ జిల్లా స్థాయి బ్యాంకర్లు, జిల్లా అధికారుల కమిటీ సమన్వయ సమావేశంలో తీర్మానం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, డిసిసి ఛైర్మన్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన డిసిసి అత్యవసర సమావేశంలో తీర్మానం చేశారు. జిల్లాలో సెప్టెంబరు 8న ఒక్క రోజులోనే 18 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతోపాటు, వరుసగా రెండు మూడు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలతో వరి, ఇతర ఉద్యానవంటలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. దీనితోపాటు రోడ్లు, వంతెనలు, సాగునీటి వనరులు ఇతర ఆస్తులకు నష్టాలు జరిగాయని పేర్కొన్నారు. కోళ్లు వంటి పశుసంపదకు కూడా పలు ప్రాంతాల్లో నష్టం జరిగిందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని జిల్లాలో కురిసిన వర్షాలను ప్రకృతి విపత్తుగా పరిగణించి తదనంతర చర్యలు చేపట్టాలని కోరుతూ తీర్మానాన్ని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, లీడ్ జిల్లా మేనేజర్ రమణమూర్తి, నబార్డు ఏ.జి.ఎం. నాగార్జున, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణచక్రవర్తి, సిపిఓ బాలాజీ, వ్యవసాయ శాఖ జె.డి. వి.టి.రామారావు, మెప్మా పి.డి. సుధాకర్, ఉద్యానశాఖ ఏ.డి. జమదగ్ని, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, మత్స్యశాఖ డి.డి. నిర్మలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల రుణాలను ముమ్మరం చేయాలి

జిల్లాలో కౌలు రైతులకు రుణాలు అందించే కార్యక్రమాన్ని బ్యాంకులు మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ బ్యాంకర్లను కోరారు. కౌలు రైతులకు రుణాలు అందించే కార్యక్రమంపై డిసిసి సమావేశంలో కలెక్టర్ సమీక్షించారు. 2333 మంది కౌలు రైతులకు రుణాల కోసం బ్యాంకులకు దరఖాస్తులు పంపించామని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామారావు వివరించారు. వీరందరికీ వెంటనే ఆయా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని సూచించారు.

విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర - వేపాడ : ప్రస్తుతం వాతావరణం వర్షాకాలం పరిస్థితిల దృశ్య పాఠశాలకు వచ్చే విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారి జి. జగదీ శ్వరరావు సూచించారు. మంగళవారం మం డల వనరుల కేంద్రంలో పాఠశాలల ప్రధానో పాధ్యా యులతో సమావేశం నిర్వహించారు. ఈఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జిల్లా గౌరవ నోడల్ అధికారి అలాగే ఆర్జెడి, డీఈఓ సూచనల మేరకు ఉపాధ్యాయులకు పలు విషయములు తెలియ జేశారు. వర్షాలు దృశ్య వాతావరణ పరిస్థితులు దృశ్య శిధిలావస్థలో ఉన్నటువంటి పాఠశాల భవనములకు దగ్గరకు విద్యార్థులను వెళ్ళనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండిఎం ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాలు విద్యార్థులకు వేడివేడిగా రుచిగా తగిన పోషక విలువలతో కూడిన భోజనం పెట్టాలని, అలాగే విద్యార్థులకు వేడినీళ్ల అందించాలని యుడైస్ ప్లస్ జనరల్ ప్రొఫైల్ నింపినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని వివరాలు నింపాలని తెలియజేశారు.అలాగే ఈ నెల 5న గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు స్వీకరించిన దబ్బరాజుపేట ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు రెడ్డి శంకర్రావును మండల విద్యాశాఖ అధికారులు జి.జగదీశ్వర రావు, పి.బాల భాస్కరరావు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

48 మంది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 48 మంది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్యాధికారిణి ఏ.ధరణి అన్నారు. మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ ఆదయాన్ (పి.ఎం.ఎస్.ఎం.ఎ) కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహించి ఉచితంగా ల్యాబ్ పరీక్షలు అలాగే మందులు అందించి గర్భిణీతో ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వైద్యాధికారిని ఏ. ధరణి గైనకాలజిస్టు ఎస్ పని శ్రీ తెలియజేశారు. అనంతరం బానాది గ్రామానికి చెందిన శ్రీ సత్య సాయి సేవ సమితి ఏర్పాటు చేసిన భోజనాలు గర్భిణీలకు వడ్డించి పెట్టారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ ఆంజనేయులు వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇరువైపులా తుప్పలు పొంచి ఉన్నా ప్రమాదాలు

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురిపల్లి లావేరు వెళ్లే రహదారి కిరువైపులా విపరీతంగా పెరిగిపోయిన తుప్పలతో ప్రయా ణికులకు ప్రమాదం పొంచి ఉన్నదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన లావేరు రోడ్డులో గల పలు గ్రామాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్డు కిరువైపులా ప్రమాదకరంగా ఉన్న తువ్వలను పరిశీలించారు. చీపురుపల్లి మండలం అలజంగి, మెట్టపల్లి, సంకుపాలెం వరకు యాక్సిడెంట్ జోన్ లో రోడ్డుకి ఇరువైపులా తుప్పలు, పిచ్చి మొక్కలు పూర్తిగా రోడ్డు మీదకు వచ్చి రోడ్డు మలుపుల వద్ద రోడ్డు అసలు కనిపించక యాక్సిడెంట్‌లు అవుతున్న పరిస్థితి అక్కడి ప్రజలు, యూత్ సభ్యులు జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష శ్రీనివాసనాయుడు గారి దృష్టి కి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించి తన సొంతనిధులు తో జేసీబీ ఏర్పాటు చేసి రోడ్డు కి ఇరువైపులా వున్న పొదలు, మొక్కలు తొలగించడం అపని పర్యవేక్షణ చేస్తున్న జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు చీపురుపల్లి నుంచి సుభద్రపురం రోడ్డులో అలజంగి నుంచి ముల్లుపేట మధ్యలో, అలాగే మెట్టపల్లి నుంచి సంకుపాలెం వరకు యాక్సిడెంట్ జోన్ మలుపుల వద్ద ప్రమాద సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి అని, స్థానిక యువకులు నాయకులు మా దృష్టికి ఈ సమస్యను తీసుకుని వచ్చారు అని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న పరిస్థితి వుంది అని చాలా మంది యాక్సిడెంట్‌లో ప్రాణాలు కోల్పోవడం అలాగే వికలాంగులుగా అవుతున్నారు. అని సమస్య తీవ్రత్త దృష్టిలో పెట్టుకొని నిధులు ఇంత తొందరలో మంజూరు అయ్యే అవకాశం లేదు కనుక ప్రజల కోసం సొంత డబ్బులతో ఈ పని చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ పార్టీ నాయకులు జడ్పీటీసీ ప్రతినిధి, జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మెట్టపల్లి సర్పంచ్ చందక శ్రీనివాసరావు, ఎంపీటీసీ మీసాల ఈశ్వరావు, రామలింగాపురం అధ్యక్షులు రేవల్ల సత్తిబాబు, కుమార్, రాము, ప్రభాత్, సత్యం, దుర్గారావు వెంకీ, సంతోష్ పాల్గొన్నారు.

సీబీసీఎన్‌సీ సంస్థ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సిబి సి ఎన్ సి సంస్థ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీబీసీఎన్ సీ ఆస్తుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ సంఘమిత్ర ఆర్ఎస్ జాన్ కోరారు మంగళవారం స్థానిక ఎస్ఎంబి చర్చిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు సీబీసీఎన్సీ నిబంధనల ప్రకారం బాంక్రఫ్ట్ అయినా ఇన్సాల్వెంట్ అయినా క్రైస్తవంలో లేకపోయినా చల్లబడిన వ్యక్తులు గాని సభ్యులుగా గాని కొనసాగడానికి అనర్హులన్నారు. ఎం రత్నకుమార్ అనే వ్యక్తి.సంస్థ యొక్క ఆస్తులను అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నాడన్నారు.పై నిబంధనల ప్రకారం సంస్థలో కొనసాగడానికి అనర్హుడు అన్నారు. ఆయనపై కాకినాడ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కోర్టులో 12 క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయని కాకినాడ మూడవ టౌన్ పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ ఆయన పై ఉందన్నారు. కాకినాడలోని జూబ్లీ గర్ల్స్ హై స్కూల్ స్థలం సిపిఎం గర్ల్స్ హై స్కూల్ బొబ్బిలి స్థలాల విషయాల్లో అక్రమ విక్రయ లావాదేవీలకు పాల్పడ్డారని ఆరోపించారు. సి బి సి ఎన్ సి ఆస్తుల విషయాల్లో అమ్మకాలు కొనుగోళ్ల లావాదేవీలు ప్రభుత్వ అనుమతి లేనిదే ఎటువంటి లావాదేవీలు జరపరాదని కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ రత్నకుమార్ అక్రమాలకు పాల్పడ్డారన్నారు. సి బి సి ఎన్ సికి సంబంధం లేని వ్యక్తిగా గుర్తించి ప్రకటించాలని లావాదేవీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి అధికారులకు జిల్లా కలెక్టర్కు వినతి పత్రాలు అందజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సీబీసీఎన్ సి ప్రతినిధు ఏ ప్రసన్నకుమార్, జేసుదాస్ తదితరులు పాల్గొన్నారు

పాఠశాలల సందర్శనలో ఎంఈఓ పి.బాలభాస్కరరావు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని సోంపురం, జగ్గయ్యపేట గ్రామాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలల పరిసరాలు, తరగతి గదులు టాయిలెట్స్, వంటగది మొదలగునవి పరిశీలించిన అంతరం విద్యార్థుల వర్క్బుక్స్, తెలుగు, ఇంగ్లీష్ చదివించడం రాయించడం, చతుర్విద ప్రక్రియలు మొదలగునవి పరిశీలించారు.